# ఐదు జిల్లాలకు అడిషనల్ కలెక్టర్లు..

- ములుగుకు శ్రీజ, హనుమకొండకు రాధిక గుప్తా, జనగామకు పర్మార్ పింకేశ్, మహబూబాబాద్‌కు వత్సల్, భూపాలపల్లికి కదిరావన్
- ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్


శ్రీజ, రాధిక గుప్తా

ములుగు,డిసెంబర్15(నమస్తేతెలంగాణ): వరంగల్ ఉమ్మడి జిల్లాలోని ఐదు జిల్లాలకు నూతన అడిషనల్ కలెక్టర్లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. 2021 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారులను హనుమకొండ, ములుగు, జనగామ, మహబూబాబాద్ జిల్లాలకు, 2020 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారిని జయశంకర్‌భూపాలపల్లి జిల్లాకు నియమించారు. హనుమకొండ అడిషనల్ కలెక్టర్‌గా రాధిక గుప్తా, ములుగుకు శ్రీజ, జనగామకు పర్మార్ పింకేశ్‌కుమార్ లలిత్‌కుమార్, మహబూబాబాద్‌కు లెనిన్ వత్సల్ తొప్పొ, జయశంకర్ భూపాలపల్లికి పి. కదిరావన్‌లకు పోస్టింగ్‌లు ఇచ్చారు. వీరంతా త్వరలో బాధ్యతలు చేపట్టనున్నారు.


పింకేశ్ కుమార్, వత్సల్, కదిరావన్

# జాతర విజయవంతానికి సహకరించాలి

- పూజా కార్యక్రమాలకు ఇబ్బందులు కలుగనివ్వం
- పూజారులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం
- కలెక్టర్ ఇలా త్రిపాఠి


తాగునీటి ఏర్పాట్ల వివరాలను తెలుసుకుంటున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

తాడ్వాయి, డిసెంబర్15: వచ్చే ఏడాది ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు నాలుగు రోజుల పాటు జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మల మహాజాతర విజయవంతానికి పూజారులు సహకరించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. మండలంలోని మేడారంలోని ఐటీడీఏ క్యాంపు కార్యాలయంలో గురువారం ఐటీడీఏ పీఓ అంకిత్‌తో కలిసి పూజారుల సమస్యలు, పూజా కార్యక్రమాల ఏర్పాట్లపై అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మక్క, సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజుల పూజారులతో మాట్లాడారు. వారి సమస్యలు ఏమైనా ఉన్నాయా అని తెలుసుకున్నారు. కొండాయి నుంచి గోవిందరాజును తీసుకువచ్చే క్రమంలో రోడ్డు సక్రమంగా లేదని, వన్‌వే ట్రాఫిక్‌తో కొండాయి మీదుగా వాహనాలను తరలిస్తుండడంతో దేవుడు వచ్చే సమయంలో ఇబ్బందులకు గురవుతున్నామని, పోలీసుల బందోబస్తును పెంచాలని పూజారి కాక వెంకటేశ్వర్లు కోరారు. పూనుగొండ్ల నుంచి కాలినడకన పగిడిద్దరాజును తీసుకువచ్చే మంగళవారం రాత్రి బస చేసే సమయంలో ఏర్పాట్లు చేపట్టాలని పూజారులు కోరారు. ఈ సందర్భంగా పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు మాట్లాడుతూ ములుగు జిల్లాకు వనదేవతలు సమ్మక్క, సారలమ్మల పేర్లు పెట్టాలని, జాతర పరిసరాల్లో పూజారుల భవనం ఏర్పాటు చేయాలని, జాతర అనంతరం గ్రామంలో పారిశుధ్య సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా స్థానికంగా శాశ్వత వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని, మహాజాతరలో అమ్మవార్లను తీసుకువచ్చే సమయంలో గతంలో పనిచేసిన అనుభవం ఉన్న అధికారులను నియమించాలన్నారు. పూజారులకు ఇబ్బంది లేకుండా డ్రెస్ కోడ్ అందించాలని కలెక్టర్‌ను జగ్గారావు కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పూజారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఆర్‌డబ్ల్యూఎస్, గిరిజన సంక్షేమ, విద్యుత్, పంచాయతీరాజ్, ఐబీ, దేవాదాయశాఖ అధికారులు పూజారుల సమస్యలు తెలుసుకుని వారు అడిగిన చోట్ల సౌకర్యాలు కల్పించాలని, వారికి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**జాతర పరిసరాల్లో పర్యటన**

జాతర పరిసరాల్లో వివిధ శాఖల ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసే ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. జంపన్నవాగు, చిలకలగుట్ట, ఆర్టీసీ బస్టాండ్, గద్దెల పరిసరాల్లో తాగునీరు, పారిశుధ్యం, స్నాన ఘట్టాల వద్ద భక్తులకు ఏర్పాటు చేసే సౌకర్యాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు నిరంతర సేవలు అందేలా అధికారులు చూడాలని, సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## పురుగుల మందు తాగి యువకుడి మృతి

ములుగురూరల్, డిసెంబర్15: పురుగుల మందు తాగి యువకుడు మృతి చెందిన ఘటన ములుగు మండలంలోని బండారుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. మృతుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇండ్ల రాజు-రజిత దంపతుల చిన్న కుమారుడు మహేష్ అలియాస్ మనీ(25) ఇంటర్మీడియట్ వరకు చదివాడు. గ్రామంలో బేకరీని ఏర్పాటు చేయగా, అనుకున్న మేర వ్యాపారం నడువకపోవడంతో కొన్ని రోజులుగా మహేష్ తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఈ క్రమంలో మూడు రోజుల క్రితం ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. చికిత్స నిమిత్తం ములుగు ప్రభుత్వ దవాఖాన తో పాటు వరంగల్‌కు తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌లోని దవాఖానకు తీసుకెళ్లారు. అక్కడి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు.

## గోదావరిలో యువకుడు గల్లంతు


రాము (ఫైల్)

మంగపేట డిసెంబర్15: మండలంలోని కమలాపురం శివారు ఇన్‌టేక్‌వెల్ సమీపంలోని గోదావరి నదిలో శుక్రవారం యువకుడు గల్లంతయ్యాడు. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మృతి చెందగా అంత్యక్రియల అనంతరం సమీపంలోని గోదావరి స్నానాలకు వెళ్లగా వారితో పాటు రాంశెట్టి రాము (22) కూడా నదిలో దిగి స్నానం చేస్తున్నాడు. ఈ క్రమంలో ప్రవాహంలో గల్లంతయ్యాడు. గమనించిన స్నేహితులు వెతికినా ఆచూకీ లభించలేదు. వెంటనే ఈ విషయాన్ని ఎస్సై రవికుమార్‌కు సమాచారం అందించగా, ఆయన సిబ్బందితో చేరుకొని జాలర్లు, గజఈతగాళ్లతో యువకుడి ఆచూకీ కోసం వెదికారు. చీకటిపడేంత వరకు గాలించినా రాము ఆచూకీ లభించలేదు.

# తుఫాన్‌తో పంట నష్టపోయానని..

- అప్పులు ఎలా తీర్చాలని మనస్తాపంతో గడ్డి మందు తాగినరైతు
- చికిత్స పొందుతూ మృతి

మంగపేట డిసెంబర్15: ఇటీవల వచ్చిన తుఫాను ప్రభావంతో తన మిర్చి తోట దెబ్బతినగా, పంట పెట్టుబడి కోసం తెచ్చిన అప్పులు మీద పడతాయని ఆందోళనకు లోనైన ఓ రైతు గడ్డి మందు తాగి మృతి చెందిన ఘటన మండలంలోని తిమ్మంపేటలో జరిగింది. కుటుంబ సభ్యులు, సహచర రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రైతు పోకల పుల్లయ్య(50) మల్లూరు అత్త చెరువు సమీపంలో తనకున్న మూడున్నర ఎకరాల పొలంలో ఈ ఏడాది మిరప తోట సాగు చేశాడు. అయితే ఇటీవల వచ్చిన తుఫాను కారణంగా మిరప చెట్లన్నీ చనిపోయాయి. ఈక్రమంలో ఆందోళనకు లోనైన పుల్లయ్య పంట పెట్టుబడి కోసం తీసుకొచ్చిన అప్పులు తీర్చలేనేమోనన్న భయంతో ఈ నెల 14న తన పొలం వల్ల గడ్డి మందు తాగి పడిపోయాడు. దీంతో కుటుంబ సభ్యులు వైద్యం కోసం హుటాహుటిన హనుమకొండలోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. పుల్లయ్యకు చికిత్స అందిస్తుండగా పరిస్థితి విషమించి శుక్రవారం సాయంత్రం మృతి చెందాడు. మృ తుడికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు.

# జపాన్‌లో ఉపాధికి ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్

కృష్ణకాలనీ, డిసెంబర్ 15: జపాన్ దేశంలో హోటల్ మేనేజ్‌మెంట్‌లో ఉద్యోగావకాశం కల్పించడానికి భూపాలపల్లి జిల్లాలోని నిరుద్యోగ యువతకు నేడు హనుమకొండలోని ములుగు రోడ్డులో గల జిల్లా ఉపాధి శాఖ కార్యాలయంలో ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎంప్లాయిమెంట్ ఇన్‌చార్జి అధికారి మల్లయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (TOM COM), రాష్ట్ర ప్ర భుత్వ కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాల శాఖ రిజిష్టర్డ్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ, జపాన్ ప్రభుత్వ పథకం-స్పెసిఫైడ్ స్కిల్డ్ వర్కర్స్ కింద హోటల్ మేనేజ్‌మెంట్ సిబ్బందికి శిక్షణ, నియామకం కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. నెలకు రూ. లక్ష నుంచి 1.50 లక్షల వరకు జీతం, ఆకర్షణీయమైన ప్యాకేజీలతో ఉద్యోగావకాశాలు కల్పిస్తారన్నా రు. వీటిలో అర్హత సాధించడానికి అభ్యర్థులు తప్పనిసరిగా హోటల్ మేనేజ్‌మెంట్‌లో డిప్లొమా లేదా డిగ్రీ కలిగి ఉండాలని లేదా హోటల్ పరిశ్రమలో ఎఫ్‌అండ్‌బీగా అనుభవం కలిగి ఉండి, 22 నుంచి 27 సంవత్సరాల వయస్సులోపు అభ్యర్థులు అర్హులన్నారు. ఎంపిక అనంతరం అవసరమైన అదనపు వృత్తిపరమైన నైపుణ్యాలపై శిక్షణ ఇస్తారన్నారు. పూర్తి వివరాలకు 78935664 93, 98496 39539, 91007 98204 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

## దొంగతనానికి పాల్పడిన నిందితుడి అరెస్టు

మంగపేట డిసెంబర్15: తనిఖీల్లో దొంగతనానికి పాల్పడిన నిందితుడు దొరకగా పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. ఎస్సై రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని కోమటిపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఈ నెల 14న పోలీసు సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న క్రమంలో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా కనపించాడు. దీంతో అతన్ని విచారించగా తాడ్వాయి మండలం, వీరాపురానికి చెందిన చేల సందీప్‌గా తేలింది. అతను గతంలో పలు దొంగతనాలు చేసి జైలుకు కూడా వెళ్లాడు. ఇటీవల కమలాపురంలో జరిగిన దొంగతనం తానే చేసినట్లు ఒప్పు కున్నాడు. నిందితుడి వద్ద రూ. లక్షా 19వేల నగదు, ఫోన్‌ను స్వా ధీనం చేసుకొని అరెస్టు చేసి రిమాండ్‌కు తర లించినట్లు ఎస్సై వివరించారు. ఈ కేసును ఛేదించడంలో కృషిచేసిన పోలీసు సిబ్బంది మోహన్, అనిల్, చంద్రమో హన్, సురేశ్, ప్రసాద్‌లను ఎస్సై అభినందించారు.

## వెంకట్‌రెడ్డి మృతికి కారణమైన ఇద్దరికి రిమాండ్

గోవిందరావుపేట, డిసెంబర్15: మండలంలోని దుంపిల్లగూడెం గ్రామంలో దనసరి వెంకట్‌రెడ్డి మృతికి కారణమైన ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. పస్రా సీఐ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. వెంకట్‌రెడ్డి ఈ నెల 5వ తేదీన ఇంటి నుంచి వెళ్లిపోగా రెండు రోజులుగా కనిపించకపోవడంతో అతని బంధువులు పస్రా పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. చల్వాయి-దుంపిల్లగూడెం మధ్యలో ఉన్న దయ్యాల వాగులో ఈ నెల 10వ తేదీన అతని మృతదేహం దొరికింది. మృతదేహంపై విద్యుత్ షాక్‌కు గురైనట్లు అనుమానాలు ఉండడంతో పలువురిని అదుపులోకి తీసుకొని విచారించాం. చల్వాయి గ్రామానికి చెందిన అర్రెం రాజు, పులుసం సారయ్య తమ పొలాల వద్ద అడవి పందుల కోసం విద్యుత్ తీగలు అమర్చగా, అటుగా వెళ్లిన వెంకట్‌రెడ్డి విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. దీంతో పై ఇద్దరు వ్యక్తులు మృతదేహానికి రాళ్లు కట్టి దయ్యాలవాగులో పడేశామని తమ విచారణలో ఒప్పుకున్నారు. నిందితులు ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు సీఐ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★మాస్టర్ ఫుట్‌వేర్, మండిబజార్, వరంగల్ నందు పనిచేయుటకు సేల్స్‌మెన్స్ కావలెను. వెంటనే సంప్ర: M. అస్లాం, సెల్: 9700909950
NTW-321591

★రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1)
శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

CHANGE OF NAME

I, **MUJJIGA VEERA LAXMI** (New Name), previously called **MUJIGA VEERA LAXMI** (Old Name), and R/o. H.No. 24-4-247, Shastri Nagar, Durga Kazipet, Kazipet Mandal, Hanumakonda District - 506004, T.S., India. and solemnly declare. both are same.

CHANGE OF NAME

I, **KOMRE RAGHUPATHI** (New Name), previously called **KUMURELI RAGHUPATHI** (Old Name), and R/o. H.No. 4-142/4, Nainpaka Village, Chityala Mandal, Jayashankar Bhupalpally Dist.- 506356, T.S., India. and solemnly declare. both are same.

కమర్షియల్ బిల్డింగ్ లీజు/ రెంటు



★హన్మకొండ-కరీంనగర్‌కు వెళ్లే మేన్‌రోడ్డుకు, చింతగట్టు R.T.O & O.R.R. కు దగ్గర 33x110 (3600 Sft.) ఓపెన్ కమర్షియల్ బిల్డింగ్ షోరూంలకు (2&4) Any కమర్షియల్ (గ్లాస్‌మార్ట్స్, ఫైవుడ్స్, రెస్టారెంట్స్, హాస్పిటల్స్‌కు అనుకూలం) గలది. Lease/ Rent కు ఇవ్వబడును. Cont. 9866324417.
NTW-321477

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
| --- | --- |
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565